1960
ఏప్రిల్, 7

## ఇన్ రే: సంత్ రామ్

**(బి.పి.సిన్హా, ప్రధాన న్యాయమూర్తి, జాఫర్ ఇమామ్, జె.ఎల్.కపూర్, కె.ఎన్.వాంచూ, కె.సి.దాస్ గుప్తా, న్యాయమూర్తులు)**

సర్వోన్నత న్యాయస్థాన నియమాలు – రిజిస్ట్రారు గారిచే ప్రకటించబడిన దళారుల జాబితా – నియమాలు – న్యాయస్థాన నియమాలకు అధికారాతీతమయినదా – సర్వోన్నత న్యాయస్థాన నియమాలు, 1950 (ఎప్పటికప్పుడు సవరించినవి) – ఆర్డర్ IVA, రూల్ 23, 24 – ఆర్టికల్స్ 145(1)(a), 14, 19, 21 భారత రాజ్యాంగ ప్రకారము.

సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదుల సంఘము యొక్క గౌరవనీయ కార్యదర్శి ఫిర్యాదు చేసినందున, సరోన్నత న్యాయస్థానము రిజిస్ట్రారుగారు , సరోన్నత న్యాయస్థాన నియమాలు 24 , ఆర్డర్ IVA ప్రకారముగా అప్పీలుదారుయొక్క పేరును దళారుల జాబితాయందు ఎందుకు చేర్చకూడదో, తెలియచేయవలసినదిగా తాఖీదును జారీ చేసింది. దానిపై రూల్స్ 23 మరియు 24 అనునవి, ఆర్టికల్ 145(1)( a) ప్రకారము న్యాయస్థానం విధించిన నియమాల ప్రకారము , అవి అధికారాతీతమైనదని, అందువలన రిజిస్ట్రారు గారి అట్టి చర్యలు చేపట్టటానికి అధికారము లేదని ఒక ప్రాథమిక అభ్యంతరాన్ని లేవనెత్తినారు. రిజిస్ట్రారు గారు అట్టి అభ్యంతరాన్ని త్రోసిపుచ్చి , వారిచే సమర్పించబడిన సాక్ష్యాధారాలను పరిశీలించి వారు ఇద్దరు “దళారులు”. వారి పేర్లను దళారుల జాబితాయందు చేర్చి , న్యాయస్థాన , ప్రకటనల బళ్లపై వ్రేలాడదీయవలసిందిగా ఆదేశించారు. అప్పీలెంటు, అట్టి విషయాన్ని ఛాంబరు న్యాయమూర్తికి మనవి చేసినందున, ఆయన దానిని రాజ్యాంగ ధర్మాసనము ముందు ఉంచవలసినదిగా నిర్దేశించినాడు.

<u>తీర్మానించబడినది</u>

సుప్రీం కోర్టు యొక్క నియమాలు , 1950 (ఎప్పటికి అప్పుడు సవరించబడిన ప్రకారము) అవి న్యాయస్థానముయొక్క నియమాలను రూపొందించే అధికారానికి అనుగుణంగా ఉన్నందున రిజిస్ట్రారుగారి యొక్క ఉత్తరువులు సమర్ధించబడినవి.

ఈ న్యాయస్థానానికి , న్యాయస్థానముయొక్క దైనందిన కార్యక్రమములు నియంత్రించుటకై , సరియైన నీతి నియమాలను , తన ముందు హాజరు అయ్యే న్యాయవాదుల నడవడికను

నియంత్రించుటకై, నియమాలను రూపొందించుటకు , మరియు వృత్తి యొక్క నీతి నియమాలు పాటించుటకు, స్వతసిద్ధమైన అధికారము కలిగియున్నదనుటలో ఎట్టి సందేహము లేదు.

అధికార పరిధియే కాకుండా , రా జ్యాంగమునందలి ఆర్టికల్ 145(1)(a) లో "కోర్టు యొక్క" "ఆచరణ మరియు అమలుపరచు పద్ధతి" అను పదాలను విస్తారమైన అర్ధములో అన్వయించుట ద్వారా, ఈ న్యాయస్థానానికి పై కోర్టు యొక్క అధికారాన్ని నియంత్రించుటకై , అధికారాన్ని ప్రధానము చేయుటకు, న్యాయస్థానమునందు హాజరు కాబడి న్యాయవాదులు , మరియు వారి యొక్క సహాయకులు, న్యాయస్థానము యొక్క దైనందిన కార్యక్రమాలలో ఏవిధంగా నడుచుకోవాలో నియంత్రిస్తుంది. దీనియొక్క ఫలితంగా , ఏ న్యాయవాది , దళారిద్వారా న్యాయసంబంధమైన విషయాన్ని అంగీకరిస్తాడో , దుష్ప్రవర్తనకు దోషి అవుతాడని రూల్ 23 మరియు రూల్ 24 అతనిని దళారుల పట్టికయందు ఎందుకు చేర్చకూడదో అనుటకు తీసుకొనవలసిన చర్యను గురించి స్పష్టంగా తెలుపుతుంది మరియు యిట్టి కార్యము యిది న్యాయస్థానముయొక్క నియమాలను రూపొందించు అధికారములోనే ఉన్నాడు.

రూల్ 24, రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 14 ను ఉల్లంఘించుతుందనికాని , అది దానికి సంబంధించి నియమాలపై వివక్షత చూపుతుందని కాని అది ఆర్టికల్ 19 కానీ 21 రాజ్యాంగాన్ని నిష్ప్రయోజనకారిగా చేస్తుందని, "ప్రాణము" అన్న పదము , ఆర్టికల్ 21 లో ఉపయోగించిన విధంగా "జీవనాధారాన్ని" అతిక్రమిస్తుందన్న వాదనను లేవనెత్తుటలో ఎట్లాంటి బలము లేదు. ఏ దళారి కూడా, న్యాయస్థానముయొక్క దైనందిన కార్యక్రమములందు , కలుగుచేసుకొను హక్కుకలదని కోరలేదు. ఈ నియమము న్యాయవాద వృత్తి యొక్క పవిత్రతను కాపాడుటకు సామాన్య ప్రజానీకము యొక్క నమ్మకాన్ని కాపాడుటకు మరియు న్యాయస్థానము యొక్క విధి నిర్వహణలో దళారుల ప్రమేయము లేకుండా చేయుటకు ఉద్దేశింపబడింది.

సివిల్ అప్పీలేట్ పరిధి: సివిల్ మిస్లేనియస్ పిటిషన్ నెం.928/1959

రిజిస్ట్రార్ ఉత్తరువును సవాలు చేస్తూ ఆయన ఉత్తరువు తేదీ 16-5-1959 కు వ్యతిరేకముగా ఈ అప్పీలు నివేదింపబడింది.

శ్రీ ఎం.జి.భీమసేన రావు సంత్ రామ్ తరపున

శ్రీ హెచ్.ఎన్.సన్యాల్ , ఎడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా , శ్రీ ఎన్.ఎస్.బింద్రా మరియు శ్రీ ఆర్.హెచ్.ధేబర్, భారతీయ అటార్నీ జనరల్ తరపున

న్యాయస్థానము యొక్క తీర్పు ఏప్రిల్ 7 , 1960 నాడు ప్రధాన న్యాయమూర్తి , సిన్హా గారిచే ప్రకటింపబడింది.

ఛాంబర్ న్యాయాధీశుల యొక్క ఉత్తరువు తేదీ 14-8-1959 , రాజ్యాంగము యొక్క ఆర్టికల్ 145 తో పాటు , అత్యున్నత న్యాయస్థానం నియమాలు రూల్ 24 లేదా IV-A (ఎప్పటికప్పుడు సవరించినది) యొక్క ప్రత్యేక సూచన ప్రకారము , ఈ విషయము రాజ్యాంగ ధర్మాసనము ముందు ఉంచబడినది.

సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘము తమ పాలకవర్గముయొక్క తీర్మానమును తమయొక్క లేఖ తేదీ 28-4-1959, ద్వారా పంపినందుచేత, రిజిస్ట్రార్ దానిపై తగిన చర్యను రూల్ 24(2) ఆర్డర్ IV-A ప్రకారము ప్రారంభించి , దానిపై విచారణ జరిపినట్లుగా కనబడుచున్నది. సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘ గౌరవ కార్యదర్శి , సంత్ రామ్ మరియు బుద్ధదేవ్ శర్మ అను యిద్దరు వ్యక్తులపై పంపిన ఫిర్యాదుపై విచారణ చేయబడింది. ఆ ఇద్దరు వ్యక్తులు ప్రతిరోజూ న్యాయస్థాన ఆవరణలో కనబడుతున్నారని, ముఖ్యంగా న్యాయవాదుల సంఘం ముందు దాని ముందు వరండాలో తిరుగుతూ "అవాంఛనీయ కార్యక్రమాలు" కొనసాగిస్తున్నారని మరియు కక్షిదారులను పలకరిస్తున్నారు అనేది , వారిపై అభియోగము. అట్టి ఫిర్యాదును స్వీకరించిన రిజిస్ట్రారు వారిద్దరికి , వారి పేరును "దళారుల" పట్టికలో ఎందుకు చేర్చకూడదనియు ; మరియు అట్టి పట్టికను కోర్టు నోటీసు బోర్డునందు ఎందుకు తగిలించకూడదో" తెలియచేయమని వారికి r.24 ప్రకాము నోటీసులు పంపినారు. రిజిస్ట్రారు , విచారణ జరుపుటకై ఒక తేదీని నిర్ణయించి , ఆ వ్యక్తులను తన ఎదుట హాజరు కమ్మని , వారికి తోచిన సలహాల ప్రకారము, వారి పేర్లను జాబితాలో ఎందుకు చేర్చకూడదో తెలుపుటకు సరియైన సాక్ష్యాలను ప్రవేశ పెట్టమని కోరినారు. ఆ నోటీసు ద్వారా , ఆ ఫిర్యాదుకు సమాధానం , ఏదైనా వుంటే ; దానిని 9-5-1959 లోగా దాఖలు చేయమని , వారియొక్క సాక్ష్యాలను , సాక్ష్యాలతో సహా 9-5-1959 నాడు జరిగే విచారణ నాడు సిద్ధంగా ఉండమని తెలిపినారు. ఫిర్యాదు యొక్క ప్రతులను మరియు ప్రస్తుత విషయానికి సంబంధించిన పత్రాలను , సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘం కార్యదర్శికి పంపుతూ వారిని ఈ కార్యక్రమములో పాలుపంచుకోవలసినదిగా కోరుతూ , ఈ ఫిర్యాదుకు సంబంధించి, దానికి బలము చేకూర్చే యింకా ఏవైనా సాక్ష్యాలు ఉన్నట్లయితే , వాటిని సిద్ధం చేసుకొని ఈ చర్యయందు పాలుపంచుకోమని కోరినాడు. పైన తెలుపబడిన నోటీసును పురస్కరించుకొని బుధ్ దేవ్ శర్మ @ బి.డి.పాతక్ 6-5-1959 , నాడు విషయానికి సంబంధించిన కొన్ని నిర్దిష్టమైన పత్రాలని జత చేస్తూ , ఒక జవాబును దాఖలు చేసినాడు. ఈ జవాబునందు తన జీవనోపాధిని

కొనసాగించుటకు అతను , తనయొక్క యజమాని అయిన సి. ధరం భూషణ్ , వకీలు గారికి , తన యొక్క పేరును, న్యాయవాదుల సంఘమునందు మరియు రిజిస్ట్రీనందు గుమాస్తా నమోదు చేయుటకు అనుమతించవలసినదిగా అభ్యర్ధించినాడు. 8-5-1959 సంత్ రామ్ , శ్రీ ఏం.జి.భీంసేన రావు , వకీలు యిచ్చిన ఒక ధ్రువపత్రాన్ని జతపరుస్తూ, తనను ఈ నోటీసునుండి విముక్తి చేయమని, మరియు, తను ప్రస్తుత యజమానివద్ద ఉద్యోగములో కొనసాగిస్తూ , జీవనోపాధిని పొందుటకు అనుమతించమని అభ్యర్ధించినాడు. పైన తెలిపిన చర్యలు 9-5-1959 నాడు ప్రారంభించి , సాక్ష్యాలను నమోదు చేసిన అనంతరము 11-5-1959 నాడు ముగించడం జరిగింది.

చర్యలు ప్రారంభించిన నియమమునందు , ఏ నియమముల ప్రకారమైన ఈ వ్యక్తులకు వ్యతిరేకముగా చర్య ప్రాంభింపబడింది. అట్టి సుప్రీం కోర్టు నియమావళి రాజ్యాంగముయొక్క ఆర్టికిల్ 145 ప్రకారము , సుప్రీం కోర్టుకు దాఖలు చేయబడిన అధికారానికి విరుద్ధంగా ఉన్నదని , ప్రాథమిక అభ్యంతరాన్ని లేవనెత్తినారు. రిజిస్ట్రారు కి ఈ చర్యలు వారికి వ్యతిరేకముగా ఆరంభించుటకు అధికారము లేదని వాదించినారు. రిజిస్ట్రారు అట్టి ప్రాథమిక అభ్యంతరాన్ని త్రోసిపుచ్చుతూ , తనకు నియమాలకు అతీతంగా ప్రయాణించడానికి తనకు అర్హత లేదని , తను తప్పక నియమాలను అనుసరించాలని, అయినప్పటికీ , ఒకవేళ తనకు అధికారం ఉన్నట్లు సూచించినట్లయితే , తాను ప్రాథమిక అభ్యంతరాన్ని , దానియొక్క యోగ్యతనుబట్టి పరిష్కరించడానికి , మరియు అట్టి అభ్యంతరము పూర్తిగా నిరాధారమైనదని తీర్మానించుటకు ఎట్లాంటి కష్టము లేదని తెలిపినాడు.

తనముందు ప్రవేశపెట్టిన సాక్ష్యాలను పరిశీలించిన అనంతరము రిజిస్ట్రారు , ఆ యిద్దరు వ్యక్తులు తరచుగా కోర్టు పరిసరాల్లో తిరుగుతూ కొంతమంది న్యాయవాదులకు , వ్యాపారాభివృద్ధికి పాల్పడడానికి అలవాటు పడ్డారని , యిందుకు తమకు కొంత పారితోషికం అందుతున్నదని , రుజువయిందని నిర్ణయిస్తూ మరియు యిట్టి వ్యవహారము , వారిపై నోటీసు అందజేయుటకు ముందు కొన్ని సంవత్సరములు ముందునుండి జరుగుతుందనే , నిర్ణయాన్ని తేదీ 16-5-1959 ద్వారా లిఖితపూర్వకంగా ప్రకటించినారు. తదనుగుణంగా , సుప్రీమ్ కోర్టు నియమాలు రూల్ 24(2) ఆర్డర్ IV-A ప్రకారము ఆ యిద్దరు వ్యక్తుల పేర్లు దళారుల జాబితాయందు చేర్చి , వెంటనే అట్టి జాబితాను ప్రకటించి , ఆ జాబితాను న్యాయస్థానము యొక్క నోటీసు బోర్డునందు నందు వ్రేలాడదీయవలసిందిగా ఆదేశించారు.

రిజిస్ట్రారుగారి యిట్టి ఉత్తరువును సవాలు చేస్తూ , సంత్ రామ్ మాత్రమే ఛాంబర్ జడ్జిగారి ముందు అప్పీలు దాఖలు చేసినారు. యింతకు ముందు సూచించినట్లుగా , అప్పీలుదారు రాజ్యాంగ

సంబంధమైన ప్రశ్నలు లేవనెత్తి అట్టి నియమాలు అధికారతీతమైనదని సవాలు చేసినందువలన చాంబరు న్యాయమూర్తి, ఈ విషయాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించమని తెలిపినారు.

మాముందు , ఈ అప్పీలుకు బలంగా లేవనెత్తిన మిగతా అంశాలతోపాటుగా , ముఖ్యంగా లేవనెత్తిన విషయం ఏమిటంటే రాజ్యాంగము యొక్క 145 అధికరణము ప్రకారము ఈ న్యాయస్థానానికి దీనియందు సవాలు చేయబడిన నియమాలతో రూపొందించుటకు అధికారం ఉన్నదా లేదా అన్నది ప్రశ్న. ప్రస్తుతము ఆచరణలో ఉన్న నియమాలు. ఏవైతే సమయానుకూలంగా సవరించబడి, 15-4-1959 నుండి అమలులోనికి వచ్చినవో , ఈ నియమాలలో, ఎలాంటి "దళారి" అను పదాన్ని నిర్వచించిన ఎలాంటి నియమము లేక అలా నిందించబడిన వ్యక్తులను గురించి వ్యవహరించుటకు గాని సరియైన కార్య విధానము గానే సూచించబడలేదు. కావున , ఆర్డర్ IV-Aను జత చేయబడింది. దానికి "వృత్తిపరమైన అనుచిత నడవడి (లేదా ప్రవర్తన) అని శీర్షిక యివ్వ బడింది. ఈ శీర్షిక ఈ న్యాయస్థానమునందు , వృత్తిలో ఉన్న ఏ న్యాయవాదిపైన తాత్కాలికంగా వృత్తి నుండి దూరంగా ఉంచుటకు , లేదా వృత్తి నుండి తొలగించవలసినప్పుడు , న్యాయవాదుల పట్టీ నుండి తొలగించుటకు, దానికి అనుసరించవలసిన పద్ధతులను కలిగి ఉంటుంది యిందుకు సంబంధించిన నియమ నిబంధనలు 23 మరియు 84 నియమాలలో ఈ క్రింది పదజాలంతో రూపొందించబడ్డాయి.

"23. ఏ న్యాయవాది అయినా "దళారి" జాబితాయందు పేరు చేర్చబడిన వ్యక్తి ద్వారా న్యాయ సహాయాన్ని అందించుటకు ఒప్పందము చేసుకున్నాడో , ఈ క్రింది నియమములో సూచించబడినట్లుగా, అతని వృత్తి సంబంధమైన అనుచిత నడవడికకు సంబంధించిన అపరాధిగా పరిగణింపబడుతారు.

వివరణ:-

ఎవరయినా ఒక వ్యక్తి ఒక న్యాయవాది తరపున కానీ , లేదా అతనినుండిగాని , అతని న్యాయవృత్తిని పరిగణనలోనికి తీసుకొని లేదా అతని పారితోషికాన్ని పరిగణనలోనికి తీసుకొనిగాని , అటువంటి న్యాయవాదిని ఎవరైనా ఒక వ్యక్తిగాని/కక్షిదారు గాని తన తరపున తన పనుల గురించి నియమించుటకు, సిఫారసు చేయు నిమిత్తము తరచుగా న్యాయస్థాన ప్రాంగణాలను దర్శించు వ్యక్తులను "దళారి" అని పిలుస్తారు."

24(1) రిజిస్ట్రారు , సాధారణ ప్రజానీకముచేత , తనకు సంతృప్తికరమైన సాక్ష్యాధారాలతో రుజువు చేసిన పిమ్మట , దళారీతనాన్ని ఒక అలవాటుగా రూపొందించుకొన్న వ్యక్తుల పేర్లను "ఒక

దళారుల జాబితా" గా ప్రకటించాలి. ఇట్టి జాబితాను సమయానుకూలంగా , ఎప్పటికప్పుడు మార్పు చేయుటగాని, సవరించుట గాని చేయాలి.

ఇట్టి దళారుల యొక్క జాబితా ప్రతిని కోర్టు యొక్క నోటీసు బోర్డు పైన తప్పక వేలాడదీయాలి.

వివరణ:–

ఈ నియమానికి సంబంధించినంతవరకు సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘము , ఒక వ్యక్తిని దళారిగా తీర్మానించుట, అనునది, అతనియొక్క కీర్తి, గౌరవానికి సంబంధించి సాక్ష్యంగా ఉంటుంది.

(2) ఏ వ్యక్తి యొక్క పేరునుకూడా , అట్లు అతని పేరు దళారుల పట్టికయందు ఎందుకు చేర్చకూడదో, వివరించుటకు అతనికి అవకాశము ఇవ్వకుండా , అట్టి పట్టికలో చేర్చరాదు. ఏ వ్యక్తి అయిన, తన పేరు దళారుల పట్టికలో చేర్చిన రిజిస్ట్రారు ఉత్తరువు సవాలు చేస్తూ ఛాంబర్ న్యాయాధికారికి అప్పీలు చేసుకొనవచ్చు.

(3) రిజిస్ట్రారు , సార్వజనీనమైనగాని లేదా ఏదేని ప్రత్యేకమైన ఉత్తరువుద్వారా గాని , అట్లు దళారుల జాబితాలో చేర్చబడిన వ్యక్తులను కోర్టు ఆవరణలోనికి ప్రవేశించకుండా నిషేధించవచ్చు.

ఇపుడు ప్రశ్న ఏమంటే రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 145(1)( A) ద్వారా ఈ న్యాయస్థానముపై దాఖలు చేయబడిన అధికారములు , ఇట్టి నియమాలను రూపొందించడంలో , పై అధికారములకు లోబడి ఉన్నాయా లేదా ఆర్టికల్ 145(1)(A) ఈ క్రింది విధంగా ఉంది.

"145(1) పార్లమెంటు రూపొందించిన చట్టములకు లోబడి , సుప్రీం కోర్టు , ఎప్పటికప్పుడు , తన యొక్క పరిపాలన , మరియు ఆచార వ్యవహారముల , కార్య విధాన నియమాలను , నియంత్రించుకొనుటకు, రాష్ట్రపతి యొక్క అనుమతితో , తగిన నియమాలను రూపొందించుకొనవచ్చు.

(a) న్యాయస్థానమునందు, న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న వ్యక్తులకు సంబంధించిన నియమాలు:

న్యాయస్థానము యొక్క అట్టి అధికారము , న్యాయస్థానము యొక్క ఆచార వ్యవహారములు నియంత్రించుట కొరకు నియమాలను రూపొందించుటకొరకు మాత్రమే ఉద్దేశింపబడిందని , కానీ ఒక వ్యక్తిని దళారిగా ప్రకటించు ప్రక్రియకు ఉపయోగపడుటకు కాదని వాదించినారు. మా అభిప్రాయమునందు ఈ వాదన యందు ఎట్టి బలము లేదు. ఈ న్యాయస్థానమునకు కోర్టు

యందు మరియు కోర్టు వెలుపల జరుగవలసిన పద్ధతులను నియంత్రించుటకు మరియు న్యాయవాదుల వృత్తిపరమైన చర్యలను నియంత్రించుటకు తగిన నియమాలను రూపొందించుటకు అధికారము లేదనుట సరియైన వాదన కాదు. ఈ న్యాయస్థానము హాజరు పరచే వ్యక్తుల యొక్క పనితీరు , నడివడిక , వారు అనుసరించే వృత్తిపరమైన నేటి నిబంధనలు నియంత్రించుటకు, ఆర్టికల్ 145(1) రాజ్యాంగము ద్వారా సంక్రమించిన అధికారము లేక , అంతకు మించి స్వతస్సిద్ధమైన అధికారము కలిగివుంది.ఈ న్యాయస్థానము తనయందు పనిచేయు అధికారులు మరియు న్యాయవాదుల జాబితాలోనికి వారి పేరు చేర్చబడి , వృత్తిని కొనసాగించుటకు అనుమతించబడినవారు , తమయొక్క వృత్తి నిర్వహణ ఖచ్చితంగా , మరియు నీతిగా నిర్వహించుటకొరకు , నియమాలను రూపొందించుటకు సంపూర్ణ అధికారము కలిగి ఉండాలి. ఈ న్యాయస్థానము , సందర్భానుసారంగా రూపొందించు శాసనాలకు లోబడి , న్యాయస్థానమునందు క్రమశిక్షణతో మసలుకొనుటకు , కోర్టులో హాజరు అగుటకు మరియు వారు వారి విధులకు సరియైన రీతిలో నిర్వర్తించుటకు వారిని సరియైన ప్రమాణాలను పాటించమని పట్టుబట్టే అధికారము కలిగి ఉంటుంది. కాబట్టి , ఈ న్యాయస్థానం, భారతీయ సర్వోన్నత న్యాయస్థానముగా, తన విధులను నిర్వహించు భాగంగా, ఈ న్యాయస్థానం ఎవరైతే వారి యొక్క బాధ్యతలను , చట్టపరమైన విధి నిర్వహణ బాధ్యతలు కలిగి ఉన్నారో , వారు సరియైన నడవడిక కలిగిన వారుగా ఉండాలని మరియు న్యాయ పాలనాయందు ఉత్తమమైన సేవలు అందించుటకు సరియగు నియమాలను రూపొందించు బాధ్యత కలిగి ఉన్నది. ఈ న్యాయస్థానము తనకు స్వతఃసిద్ధముగా కలిగిన అధికారములే గాక , రాజ్యాంగము, తనంతతానుగా ఈ న్యాయస్థానము , తనయొక్క ఆచార , వ్యవహారములకు సంబంధించిన కార్యక్రమములు సజావుగా జరుగుటకు అవసరమైన నియమాలు రూపొందించుకొను అధికారాన్ని దఖలుపరిచింది. ఈ సందర్భములో "న్యాయస్థానముయొక్క ఆచారము మరియు పద్ధతులు" అను పద సముదాయము , తనముందు హాజరు అవుతున్న వ్యక్తుల నడవడికను నియంత్రించుటకై , కోర్టు యొక్క వ్యవహారములు సరియైన రీతిలో జరుగుటకు , విస్తృతమైన మరియు విపులమైన రీతిలో అన్వయించవలసి ఉన్నది. ఆ విధంగా న్యాయవాదుల మరియు వారియొక్క సహాయకుల ప్రవర్తన కోర్టు కార్యక్రమము నడవడికకు సంబంధించి , ఎల్లపుడూ న్యాయస్థానము రూపొందించిన నియమాలకు నిబంధనలకు లోబడి ఉంటుంది.

ఒకసారి , న్యాయస్థానము , తనముందు వృత్తిలో కొనసాగుతున్న వ్యక్తుల నడవడికకు సంబంధించిన నియమ నిబంధనలు రూపొందించు అధికారము కలదని నిర్ధారించి నందువలన; న్యాయవాదుల ప్రవర్తనా నియమావళిని నిర్దేశించుటకు , న్యాయవాదులవద్దకు వారి సలహా సంప్రదింపులకొరకు వచ్చువారితో వారి సంబంధాలను మరియు న్యాయస్థానముయొక్క అధికారులతో వారి ప్రవర్తనను నియంత్రించుటకు , నియమ నిబంధనలు రూపొందించు అధికారము కలిగి వున్నదని నిర్ణయింపబడింది. ఎప్పుడైతే ఒక్క న్యాయవాది, ఏదేని ఒక న్యాయ/చట్ట సంబంధమైన కార్యక్రమము నిర్వర్తించుటకు , ఒక దళారి ద్వారా, ఒప్పందము కుదుర్చుకున్నాడో, వృత్తి సంబంధమైన దుష్ప్రవర్తనకు అపరాధిగా, నిర్ణయించి అధికారము రూల్ 23 చెందనిస్తుంది, అట్టి నియమము , నియమాలను రూపొందించు కార్యక్రమము అధికార పరిధిలో లేదు. పై దానిని అనుసరించి పై నియమాలను అమలు పరచుట కొరకై “ఒక దళారి” అను పదాన్ని నిర్వచించవలసి వుంది ; ఈ నిర్వచనం రూల్ 23, వివరణలో తెలియబడింది. అలాగే , రూల్ 24 ఏదైతే, ఒక వ్యక్తి , దళారీ ఔనో కాదో నిర్ణయించుటకు మరియు అట్టి నిర్ణయాన్ని ప్రచురించుటకు పద్ధతిని , మరియు చర్యలను నిర్దేశిస్తుందో , మరియు అట్టి విచారణకై సరియైన పద్ధతిని నిర్దేశిస్తుందో , అట్టిది ఈ న్యాయస్థానము యొక్క నియమాలను రూపొందించిన నియమం పరిధిలోనే ఉండాలి. అందువలన, మాయొక్క అభిప్రాయమందు రూల్ 24, ఈ న్యాయస్థానముయొక్క నియమాలను రూపొందించి అధికార పరిధికి అతీతంగా ఉన్నదని వాదించుట వ్యర్థమైనది.

తదుపరి రూల్ 24 యొక్క చట్ట నిబంధనలు , రాజ్యాంగంయొక్క ఆర్టికల్ 14 ను ఉల్లంఘించుతున్నాయని వాదించబడింది. ఇలాగున ఆరోపించబడిన వివక్షతను సూచించుట అప్పీలుదారుకు కష్టతరమైనది , మరియు , ఇచట ప్రశ్నించబడిన చట్ట నిబంధనలకు మరియు న్యాయవాదుల వృత్తియొక్క చట్టం (యాక్ట్ XVIII/1879) సెక్షన్ 36 కొంత అసమానత వుందని , అస్పష్టంగా ప్రతిపాదించినారు. తరచుగా కోర్టు ఆవరణను సందర్శించే వ్యక్తులందరు సమయము వచ్చినప్పుడు అవే నిబంధనలతో వ్యవహరింపబడాలి. రూల్ 24 ప్రకారము “దళారుల” జాబితాలో చేర్చబడిన వ్యక్తులందరు వేరైనా ఇతర పరిశీలనలతో సంబంధము లేకుండా , ఒకే విధంగా వ్యవహరింపబడుతారు. అందువలన కోర్టు ఆవరణకు సంబంధించినంతవరకు , వివక్షత ఉన్నదనుటకు ఎట్లాంటి అవకాశము లేదు. ఇచ్చట ప్రశ్నించబడిన నియమాలు , వ్యక్తులను న్యాయస్థాన ఆవరణనుండి

తొలగించినట్లుగా, మరియి అతనియొక్క జీవనాధారమైన వృత్తిని కొనసాగించుటపై వివక్షత చూపించుతున్నందువలన.

అట్టి నియమాలు రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 19 మరియి 21 ని ఉల్లంఘించుతున్నాయని వాదించినారు. ఇంతకుముందు సూచించినట్లుగానే ఈ నియమాలు, ఈ న్యాయస్థానంయొక్క , న్యాయవాదులకు సంబధించినంతవరకు వారియొక్క పవిత్రతకు మరియు ఆ వృత్తియొక్క నీతి నియమాలను మరియు పవిత్రతను కాపాడుటకు నిర్దేశింపనబడినవి. అందువలన దళారులను న్యాయస్థాన ఆవరణనుండి తొలగించుట ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకమైనదని చెప్పలేము. నిజంగా ఒక వ్యక్తి దళారిగా నిర్ధారింపబడినట్లయితే, అతను ఒక అవినీతికరమైన వృతియొక్క ప్రభావంతో ఉండినాడో , అతను అలాంటి నీతిబాహ్యమైన వృత్తిని అనుసరించుటలో వివక్షత చూపబడుతున్నదని మొరపెట్టుకొనుట న్యాయము కాదు. కాబట్టి ఏ దళారి కూడా , కోర్టుయొక్క కార్యాచరణములందు కలుగచేసుకొను హక్కు కలదని చెప్పలేదు మరియు ప్రతి న్యాయస్థానము ఎక్కడైతే న్యాయవాదులు హాజరుపడి తనయొక్క వృత్తిని కొనసాగిస్తున్నారో , వారు దళారీతనాన్ని నిర్మూలించుటలో తమ కర్తవ్యంగా భావించాలి.

అప్పీలుదారు ఎప్పుడైతే న్యాయవాదియొక్క సహాయము లేకుండా తనంతతానుగా తన వ్యాజ్యాన్ని వాదించుటకు అనుమతించబడ్డాడో , తను తన యొక్క వాదనను వినిపిస్తూ , రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 21 ప్రకారము "జీవనము లేక ప్రాణము" అన్న పదము "జీవనాధారము" అన్న పదాన్ని కూడా కలిగివుండాలని మనవి చేసినాడు. ఇచ్చట , రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 21 ప్రకారము "జీవనము లేక ప్రాణము" అనే పదము "జీవనాధారము" అన్న పదాన్ని కూడా సూచిస్తుంది అన్న వాదనను తిరస్కరించడానికి మాత్రమే పేర్కొనాలి. జీవనాధారమును గురించిన ప్రశ్న రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 21 యొక్క పదములలో నిర్దిష్టంగా వ్యవహరింపబడలేదు. ఈ ప్రశ్న స్వతంత్రములకు సంబంధించిన ఆర్టికల్ 19 , ప్రత్యేకముగా క్లాజు (g) నందు పేర్కొనబడింది ; మరియు ఆర్టికల్ 16 లో కూడా కొంత పరిమితమైన రీతిలో వాడబడింది ; కానీ , ఆర్టికల్ 21 లో ఉపయోగించిన భాషను ఉపయోగించి "జీవితం / ప్రాణం" అన్న పదానికి , ఆర్టికల్ 21 "జీవనాధారం" అన్న పదాన్ని సూచిస్తుందన్న వాదాన్ని గట్టిగా అనుసరించలేము కూడా. ఈ ప్రతిపాదనను అతి ముఖ్యమైనదిగా , సరియైనదిగా ఆమోదించినప్పటికికూడా , దీనికి

సంబంధించిన, స్థిరపరచిన నియమాలను సాధించి , అవి సరియైనవని పరిశీలించిచూచిన తరువాతనే అప్పీలుదారుని కోర్టు ఆవరణకు వెలుపల ఉంచాలి. మేము ఈ పశ్న అధికారాతీతమైనది కాదని ఇంతకు ముందే నిర్ణయించినాము. అయితే యిప్పుడు , అప్పీలుదారు వాదించినట్లుగా దీనికి సంబంధించిన నియమాలను , పద్ధతిని సరియైన రీతిలో పరిశీలించి, సాధించినారా లేదా అన్నది ఇపుడు మిగిలిఉన్న ప్రశ్న. ఇంతకు ముందు వ్యక్తీకరించినట్లుగా, అప్పీలుదారు యొక్క పేరును దళారుల జాబితాలో ఎందుకు చేర్చరాదో , కారణము తెలియచేయమని సముచితమైన రీతిలో నోటీసు అందచేసినారు. అతను కారణమును తెలియచేయుటకై దరఖాస్తు నివేదించినప్పుడు, అతను తాను సలహాలు పొందిన విధముగా, తనయొక్క దరఖాస్తుకు సమర్థతగా తనయొక్క సాక్ష్యాలను నివేదించుటకు సమయాన్ని ఇవ్వడము జరిగింది. అప్పీలుదారు , నియమాలను కానీ , దానికి అనుసరించవలసిన పద్ధతిగాని అనుసరించ లేదని రిజిస్ట్రారు మరింత సమయాన్ని పొడిగించుటకు అనుమతించలేదని మరియు తనయొక్క సాక్షులకు సమన్లు పంపించుటకు వివక్షత చూపించినారని, అందువలన తాను సాక్షులను నివేదించు హక్కును కోల్పోయినాను అని, అతని వాదన , మా అభిప్రాయములో , ఈ వాదనయందు ఏ విధమైన విశిష్టాంశములు లేవు. ఈ విచారణ వ్యవహారాన్ని రిజిస్ట్రారు గారు రెండు తేదీలయందు వినినారు. ఈ విచారణ ఒక సంక్షిప్తమైన విచారణ. అప్పీలుదారు ఏ న్యాయవాదులనయితే తన తరపున పరీక్షించాలని కోరినాడో, వారు నిర్ణయించిన తేదీలయందు విచారణకు హాజరు , బహుశా వారు ఈ వాజ్యమును సమర్థించుటకు ఇష్టము లేక , వారు రాలేకపోయి ఉండవచ్చు. ఒక వేళ ఆ న్యాయవాదులు రిజిస్ట్రారుగారి ముందు హాజరు అయినప్పటికీ , వారు ఏమి నిరూపించగలరన్న మాట కొద్దిగా క్లిష్టమైన విషయమే. వారు వ్యతిరేకమైన విషయాన్ని నిరూపించలేకపోయారు. ఫిర్యాదుదారుడే అప్పీలెంటు “దళారుడు” అన్న విషయాన్ని సమర్థించుతూ, తను ఆపాదించిన నిందలను సమర్థిస్తూ సాక్ష్యాన్ని నివేదించాలి. యిప్పుడు రిజిస్ట్రారుగారు నిర్ణయించవలసిన ముఖ్యమైన ప్రశ్న ఏమంటే , ఫిర్యాదుదారు తన ఫిర్యాదు సమర్థనకు నివేదించిన సాక్ష్యాలు , ఆ ఫిర్యాదును రుజువు చేయుటకు సంతృప్తికరంగా అనుకూలిస్తాయా. ఇప్పుడు రిజిస్ట్రారు , తన ముందు నివేదించబడిన గౌరవంతమైన సాక్ష్యము నిర్దిష్టంగా, సంతృప్తికరంగా అప్పీలుదారు ఒక దళారి అని స్పష్టంగా నిర్ణయించబడిందా. అప్పీలుదారు మొదట సెక్షన్ 409 IPC నేరానికి దోషిగా నిరూపించబడి , ఒక వాజ్యాలకోరుగా ఈ న్యాయస్థానాన్ని సందర్శించడం మొదలుపెట్టినాడు, అతను తన వాజ్యాన్ని

చేపట్టిన న్యాయవాది వద్ద గుమస్తాగా పని చేస్తూ , చాలా తరచుగా తనయొక్క యజమానులను మార్చుతూ ; తాను న్యాయవాదుల సంఘమునందు వకీలు గుమాస్తాగా నమోదు చేసుకోకుండానే , న్యాయవాది గుమాస్తాగా పనిచేసినట్లు నటించినాడు. ఈ న్యాయస్థానమునందుగల చాలామంది న్యాయవాదుల , తాను వారియొక్క కక్షిదారులను , వేరు న్యాయవాదులను పనిలో పెట్టుకొనుటకు తప్పుదారి పట్టించుతున్నాడు. తనపై మరియు మరికొందరిపై అసత్యమైన ప్రచారము చేస్తున్నారు ; అన్న కారణాన్ని రిజిస్ట్రారుగారు ఆమోదించలేదు. అప్పీలుదారుడు, తనకుతాను గుమాస్తాగా నమోదు చేసుకోకుండానే , తను అనుమతి పొందిన గుమాస్తాగా ఎట్టి ఉద్యోగము చేయలేదన్నది ఇచ్చట స్పష్టమవుతున్న వాజ్యము. కాబట్టి సహజంగా అతడు ఈ పరిస్థితులలో వసారాలో తిరుగుతూ కనబడ్డారు; ఇది అతనికి న్యాయవాదుల కొరకు , వారికి పని పొందుటకు , ఇటువంటి నీచమైన దళారీ వృత్తికి పాల్పడుతున్నాడని నిర్ణయానికి దారి తీస్తుంది. కాబట్టి , మేము అప్పీలుదారు కేవలము నిమిత్తమాత్రమైన అనుమానానికి బాధితుడు అయినాడు అన్న వాదనను మేము సమ్మతించలేకున్నాము. ఈ సాధారణమైన ప్రాముఖ్యము లేని నిందితునికి వ్యతిరేకముగా నివేదింపబడిన సాక్ష్యము , మాయొక్క అభిప్రాయము నందు అతనిని దళారి అని ముద్ర వేయడానికి, తృప్తికరమైనదని భావిస్తున్నాము.

పైన ఉదహరించిన విచారణ , ఈ అప్పీలునందు ఎలాంటి యోగ్యత లేదనే నిర్ణయాన్ని అనుసరిస్తుంది, అందువల్ల ఈ అప్పీలు కొట్టివేయబడినది.

అప్పీలు కొట్టివేయబడింది.